తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org


హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

ఆదివారం

22 మార్చి 2026

Follow :

- ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న మున్సిపల్ కమిషనర్
- జీ ప్లస్ 5, జీ ప్లస్ 6 నిర్మాణాలు.. పర్మిషన్లు లేకుండా భవనాలు
- ఫిర్యాదులు చేసినా చర్యలు లేవు.. సొంత జేబులు నింపుకుంటున్నారని ఆరోపణ
- పర్మిషన్ లేని భవనాలను తక్షణమే నిర్మూలించాలి: బీజేపీ అధ్యక్షులు ముత్యాల మహేందర్
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని డిమాండ్

# అక్రమ కట్టడాలపై మౌనమేల

**ఇబ్రహీంపట్నం, మార్చి 21 (జనం సాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయాన్ని లూటీ చేస్తున్న పట్టించుకొని మున్సిపల్ అధికారులపై బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల మహేందర్ తీవ్ర ఆరోపణలు చేశారు. జీ ప్లస్ 2 పర్మిషన్ తీసుకొని జీ ప్లస్ 5, జీ ప్లస్ 6 కట్టడాలు ఎలా జరుగుతున్నారని ప్రశ్నించారు. పర్మిషన్ లేని భవనాలను వెంటనే నిర్మూలించాలని, ఇలాంటి అక్రమార్కులపై మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనం పాటిస్తున్నారని, అక్రమ కట్టడాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ముత్యాల మహేందర్ విమర్శించారు. పర్మిషన్ లేని భవనాల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న అక్రమార్కులతో కలిసి, మున్సిపల్ కమిషనర్ సొంత జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని, అక్రమ నిర్మాణాలను తక్షణమే నిర్మూలించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు

# సంక్షేమ పథకాలను సొంత అవసరాలకు వాడుకున్న వ్యక్తి ధారాసింగ్

- దారా సింగ్ ఇక నీ పద్ధతి మార్చుకో...
- 13వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్



**తాండూరు మార్చి 21(జనంసాక్షి) :** మాన (గిరిజన) జాతిలో ఉండి మాలో ఉన్న ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయని వ్యక్తి ధారాసింగ్ అని, ఇటీవల జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ చేసిన వ్యాఖ్యలు సభబే అని 13 వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు 13వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్ పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న ధారాసింగ్ తమ గిరిజనులకు ఎలాంటి న్యాయం చేయలేరని విమర్శించారు. సొంత ప్రయోజనాల కోసం ప్రభుత్వం అందించే పథకాలను దుర్వినియోగం చేశారని అన్నారు. తన లాభాపేక్ష కోసం పెట్రోల్ బంక్ లను ఏర్పాటుచేసి లాభం పొందుతున్నారని గుర్తు చేశారు. జాతిలో ఉండి ఇప్పటివరకు కూడా ఎస్సీ ఎస్టీ జాతిని ఆదుకున్న దాఖలాలు ఏక్కడ కూడా లేవని అన్నారు. ఇటీవల జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ ధారాసింగ్ పై చేసిన వాక్యాలను సమర్థిస్తూ ఆయన చేసిన వాక్యాలు సభబే అని సమర్థించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు బీమ్ సింగ్ నాయక్, బాబు నాయక్ తదితరులు ఉన్నారు.

## చౌక ధరకే మెడిసిన్

- ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలను వినియోగించుకోండి
- కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన.
- కరీంనగర్ డాక్టర్ స్ట్రీట్స్‌లో "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాన్ని" ప్రారంభించిన కేంద్ర మంత్రి.

➤ మెయిన్‌లో..

# "రంజాన్"తో ఆధ్యాత్మిక శక్తి

## మాజీ సర్పంచుల నేత రాజిరెడ్డి

**పరిగి మార్చి 21 జనం సాక్షి :** ఇస్లామియా దర్మం ఆచరింప జేసే విశేషాల రంజాన్ పండగ ఉత్సవాలు దోమ మండల కేంద్రం లో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మాజీ సర్పంచుల నేత రాజిరెడ్డి రంజాన్ పండగ ఉపవాస దీక్షల గురుంచి తెలిపారు ఉప వాసాల ద్వారా శక్తి సామరత్యాలు లభిస్తు మెరుగైన ఆధ్యాత్మికత శక్తి కలుగుతుంది ముస్లిం సోదరులు లోక కళ్యాణం కోసం తపిస్తారు అని రాజిరెడ్డి అన్నారు "షీర్ ఖుర్మ" విందులో లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దోమ మండల కేంద్రంలోని మజీద్ లో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి షేర్ ఖుర్మ విందులో మాజీ ప్రజాప్రతినిధులు కె రాజిరెడ్డి లక్ష్మయ్య రాజగోపాల్ చారి నరేందర్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు



# ధారూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



**ధారూర్ మర్చి 21(జనం సాక్షి) :** రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను మండలలో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు పాటించిన కఠిన ఉపవాస దీక్షల (రోజా) విరమణ సందర్భంగా ఈ వేడుకలు మిన్నంటాయి. ప్రత్యేక ప్రార్థనలు ఈద్ నమాజ్ పండుగ రోజు ఉదయాన్నే ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి, పరిమళ ద్రవ్యాలు (అత్తర్) అద్దుకుని ఈద్గాలకు లేదా మసీదులకు వెళ్లి అందరూ కలిసి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని, అందరికీ మేలు జరగాలని కోరుకున్నారు. ఆలింగనాలు శుభాకాంక్షలు ప్రార్థనలు ముగిసిన తర్వాత ఒకరినొకరు కౌగిలించుకుని "ఈద్ ముబారక్" తెలుపుకున్నారు. పగలు, ప్రతీకారాలను మరిచిపోయి స్నేహ హస్తాన్ని అందించడం ఈ పండుగ ప్రత్యేకత. పేదలకు అండగా (జకాత్ ు ఫిత్రా)రంజాన్ పండుగ ముఖ్య ఉద్దేశ్యం దాతృత్వం. జకాత్ తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానంగా ఇస్తారు. ఫిత్రా పండుగ రోజున నిరుపేదలు కూడా సంతోషంగా వేడుక చేసుకునేలా బియ్యం లేదా నగదును పంపిణీ చేస్తారు. విందు వినోదాలు రంజాన్ అంటేనే నోరూరించే పిండివంటలు గుర్తుకొస్తాయి. షీర్ ఖుర్మా పాలు సేమియా. డ్రై ఫ్రూట్స్‌తో చేసే ఈ తీపి పదార్థం ఈ పండుగకు ప్రత్యేకం. హలీం రంజాన్ నెలంతా లభించే ఈ రుచికరమైన వంటకం వేడుకల్లో ప్రధాన ఆకర్షణ. కుటుంబ సభ్యులు. స్నేహితులు అందరూ కలిసి విందులో పాల్గొంటారు. మత సామరస్యం భారతదేశంలో రంజాన్ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి. హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇఫ్తార్ విందుల్లో పాల్గొనడం, పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం మన సంస్కృతిలో ఒక భాగం. రంజాన్ పండుగ కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదు, అది క్రమశిక్షణ, సహనం మరియు తోటివారిపై ప్రేమను చాటే గొప్ప పర్వదినం. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ ఉప సర్పంచ్ యూనివర్స్ ఇబ్రహీం. మాజీ వార్డ్ మెంబర్. దావూద్. ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర మాసం రంజాన్



**షాబాద్, మార్చి 21(జనంసాక్షి) :** క్రమశిక్షణ, దాతృత్యం, ఆధ్యాత్మిక చింతన ఈ మూడింటి కలయికే రంజాన్ అని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మతిన్ అన్నారు. శనివారం రంజాన్ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ఉదయం నుంచే ప్రత్యేక నమాజ్ ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని అన్నారు. ప్రతి ముస్లిం సోదరుడు నెలరోజుల ఉపవాస దీక్షలు కటోర నియమాలు పాటించి, భక్తిశ్రద్ధలతో గడిపే పవిత్రమైన మాసం రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ ఎంఏ ఇమ్రాన్, ఎండి అన్వర్, మాజిత్, వార్డు సభ్యులు ముక్రం ఖాన్, సోహెల్, షఫీ, ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పూజ



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ పూజలు ప్రారంభిస్తున్న ఎంపీడీవో పార్టీ అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు. జిల్లేడు చౌదరి గూడ మండల పరిధి గుర్రంపల్లి గ్రామంలో లక్ష్మమ్మకు సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ కు మండల అధ్యక్షుడు రాజు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్. ఎంపీఓ హనుమంత్ రెడ్డి. పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుర్రంపల్లి సర్పంచ్ జంగయ్య.మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, మార్కెట్ డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి. జిల్లేడు సర్పంచ్. సర్పంచ్ బందెయ్య. డీలర్ రవి. సలీం.లు పాల్గొన్నారు.

## మణికొండ కెపిఆర్ కాలనీలో కోబ్రా కలకలం

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** మణికొండ కెపిఆర్ కాలనీ ఫేజ్-4లోని రోడ్ నంబర్4 వద్ద కోబ్రా పాము కనిపించడంతో స్థానికుల్లో భయాందోళన నెలకొంది. పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో రోడ్డుపై పాము సంచరిస్తుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్నేక్ క్యాచర్లకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న స్నేక్ క్యాచర్లు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పామును సురక్షితంగా పట్టుకున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే పామును పట్టుకోవడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.స్థానికులు వర్షాకాలం, చెట్లు-పొదలు ఎక్కువగా ఉండటంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, అధికారులు పరిసరాలను శుభ్రం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుద్దోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, గంగాధర్, పంబల రాజు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

- శాంతి, సంతోషం నిండాలి
- ఇదే రంజాన్ ఆశయం
- మోమీన్ పేట ఎస్సై భరత్ భూషణ్ సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్




**మోమిన్ పేట (జనంసాక్షి):** ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు అని మోమిన్ పేట ఎస్ఐ భరత్ భూషణ్ గ్రామ సర్పంచ్ గౌడ్‌లు ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకలలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ముస్లిముల పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా నా ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రంజాన్ మాసం శాంతి, సహనం, త్యాగం, సేవాభావానికి ప్రతీక. ఈ పవిత్రమైన నెలలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, సత్యనిష్ఠతో జీవించడానికి మనకు మార్గం చూపిస్తాయి. పేదలకు జకాత్ రూపంలో సహాయం చేయడం ద్వారా మనకు మానవత్వం, పరస్పర గౌరవం, ప్రేమాభిమానాల విలువను తెలియజేస్తుంది. మన సమాజంలో మత సామరస్యం మరింత బలపడాలని, అందరం కలిసి సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాను. ఈ రంజాన్ పర్వదినం మీ జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం ఆశీస్సులు లభించాలని హృదయపూ ర్వకంగా ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమం సందర్భంగా ఖురాన్ పూర్తి చేసిన బోధకులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మజీద్ కమిటీల అధ్యక్షులు బోధకులు తదితరులు పాల్గొన్నారు



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న అంబర్‌పేట్ ఎమ్మెల్యే

**అంబర్పేట్ మార్చి 21 (జనంసాక్షి):** అంబర్‌పేట్ నియోజకవర్గంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట్ ఎమ్మెల్యే వేడుకలకు హాజరై ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. వేడుకల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, రంజాన్ పర్వదినం శాంతి, సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు.

# మణికొండ మజీద్-ఎ-మహమ్మదీ మసీదులో ఈద్ ఉల్ ఫితర్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** మణికొండ సమీపంలోని డాలర్ హిల్స్, పుప్పాల గూడ పరిధిలో ఉన్న డాలర్ హిల్స్ వద్ద మజీద్-ఎ-మహమ్మదీ మసీదులో ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఇమామ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్, మహమ్మద్ బషీర్‌లు కోరుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ప్రజల మధ్య ఐక్యత కొనసాగాలని ప్రార్థించారు. నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నయీమ్, మహమ్మద్ అజీమ్, మహమ్మద్ వలి, ఎస్కే రఫీక్, మహమ్మద్ నూర్, ఫతే ఖాన్, మహమ్మద్ రబ్బాని, సయ్యద్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ అంటే త్యాగం



**షాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** తమ సంపాదనలో కొంత భాగాన్ని నిరుపేదలకు పంపిణీ చేయడం ప్రతి ముస్లిం విధిగా భావిస్తారు అని గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. శనివారం రంజాన్ పండగ సందర్భంగా మండల పరిధిలోని హైతాబాద్ ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు జరిపి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... పండగ రోజున ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ధనవంతులు పేదలకు తోచిన సహాయం చేస్తారు కేవలం భక్తి మాత్రమే కాదు సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి సోదర భావాన్ని పెంచడమే రంజాన్ పండగ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండి ఖజామీయా పటేల్, ఎండి దస్తగిర్, ఎండి జాంగిర్, ఎండి బురాన్, ఎండి అహ్మద్ జానీ, మోయిన్ సబ్, గౌస్, గౌస్ పాషా, యూసుఫ్, మజ్ను, రహమత్ ఖాన్, ముజీబ్, అంజద్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ అనిత సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### తాండూర్ నూతన ఆర్డీవో కె. అనితకు బిఎస్ ఆర్ ఘన స్వాగతం



**తాండూరు మార్చి 21 (జనంసాక్షి):** ఆర్డీవో అనిత సేవలు ప్రజల సద్విని యోగం చేసుకోవాలని ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు నూతన ఆర్.డి.ఓ గా బాధ్యతలు స్వీకరించిన కె. అనితని కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి (బిఎస్ఆర్) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు.ఈ సందర్భంగా బిఎస్ఆర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, తాండూర్ అభివృద్ధికి ఆమె సేవలు ఉపయోగ పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్.డి.ఓ అనిత ఈ ఆత్మీయ స్వాగతానికి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

- **పులుమామిడి గ్రామమైనార్టీ సోదరీ సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు**
- **నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య.**
- **గ్రామ సర్పంచ్ దాన నర్సింలు**



**నవాబుపేట్ మార్చి 21 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిడి, చిట్టిగిద్దా, ఏక్ మామిడి, ఎల్లకొండ, గంగ్యడా, అక్నాపూర్, చించల్ పేట్, మరియు వివిధ గ్రామాలలో ఉన్న మైనార్టీ సోదరీ సోదరీమణులందరికీ పేరుపేరునా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన. మేడిపల్లి వెంకటయ్య శనివారం ఆయన మాట్లాడుతూ నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీధర్,మాజీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కుమార్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్, ఆత్మను మేల్కొలిపే విప్లవం. ఈ నెలలో అవతరించిన ఖురాన్... కేవలం పఠన గ్రంథం కాదు.. అది చైతన్యాన్ని శుద్ధి చేసే అద్దం.. రమజాన్... ప్రపంచాన్ని విడిచిపెట్టి పరలోకాన్ని వెతకమని చెప్పదు.. ఇహలోకంలోనే పరమార్థాన్ని కనుగొనమని బోధిస్తుంది. .!! ఒక పేదవాడి ఆకలి గుర్తించిన నాడే ఉపవాసం.. అర్థవంతమవుతుంది. అదే మనకు రోజా నేర్పించేది. రమజాన్ అనేది నిశ్శబ్ద విప్లవం... అందుకే రమజాన్ ను ఆచరించడం కంటే అనుభవించడం ముఖ్యం. నియమాలను పాటించడం కంటే, మనసులో మార్పురావడం ప్రధానం,అదే దైవ ప్రవక్త ముహమ్మద్ సతన విశ్వాసుల నుండి ఆశించేది. ఈద్,అంటే కరుణామయుడు అయిన...అల్లాహ..కు కృతజ్ఞతలు తెలియజేయడం. విశ్వాసులు తమ నమ్మకాన్ని స్థిరపరచుకోవడం ధర్మాన్ని బలపరచడం. ఇస్లాం విశ్వాసులు పాటించాల్సిన మూడు రకాల దాన ధర్మాలు. జకాత్, ,సదఖా, సదఖా జరియా సంపద పంపిణీ ద్వారా సామాజిక అసమానతలు కొంతమేరైనా తగ్గాలనేది మనకు పవిత్ర ఖురాన్ బోధిస్తుంది. హృదయపూర్వకంగా చేసే దానం పాపాలను నశింపచేసి ఆధ్యాత్మిక రక్షణను కలిగిస్తుంది. అంతే గాకుండా దాతలకు ఎన్నోరెట్లు ప్రతిఫలాలను అందిస్తుంది. నెల రోజుల పాటు, అల్లాహ్,చూపిన బాటలో నడచి, ఆత్మ పరిశుద్ధమై మిగతా పదకొండు నెలలు సాటి మానవుల పట్ల దయా, క్షమా, శాంతిని చూపించడానికి సంసిద్ధులవుతున్న అల్లాహ్ పట్ల విశ్వాసం కలిగిన ప్రియ మిత్రులందరికీ పవిత్ర ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ సోదరి సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు నవాబు పేట్ సర్పంచి గాజులగూడం నరసింహ రెడ్డి, పులుమామిడి సర్పంచి దాన నర్సింలు, ఎల్లకొండ సర్పంచి కావలి కొండల్ యాదవ్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అనంతగిరిపల్లి ప్రభాకర్, యావపూర్ మంగలి శివనీల లక్ష్మణ్, మాదారం తలారి వెంకటమ్మ, చంచల్పేట్ అనసూయ అనంతరంలో, నారే గూడా సర్పంచ. దీపికదశరథ్, పూలపల్లి సర్పంచ్ భాగ్య మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు, అర్కతల వడ్డే రాములు, మాజీ ఎంపీటీసీ తలారి యాదయ్య, మాజీ ఉపసర్పంచి సంగారెడ్డి, పులుమామిడి ఉప సర్పంచ్ నాగిరెడ్డి, మల్లేశం,మాజీ ఉప సర్పంచ్ ఊరెళ్ళా సుధాకర్, వివిధ పులుమామిడి గ్రామా మైనార్టీ సోదరులు, మేరాజ్, అమీర్ ఖాన్, ఫెరోజ్, గౌస్, షౌకత్ ఖాన్, అక్రమ్ ఖాన్, మహమ్మద్ గౌస్, జావీద్, నసీర్, ఇమ్రాన్ ఖాన్, షాబుద్దీన్, జావిద్ ఖాన్, జాంగిర్, నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల మైనార్టీ సోదరి సోదరీమణుల అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



- **రాజకీయాలకతీతంగా వేడుకలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు**

**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి):** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ వేడుకలు కుత్బు ల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ప్రార్థన మందిరాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రార్థన మందిరాలను సందర్శించి ముస్లిం సోదరులతో పాటు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

**రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ దుండిగల్ ,మల్లంపేట ప్రాంతాలలో మీ పర్యటించి మల్లంపేట గ్రామంలోని ఈద్గా వద్ద నిర్వహించిన వేడుకలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రా తృత్వానికి ప్రత్యేకంగా పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలో సహనం ,వినయం, దాతృత్వం వంటి విలువలను నేర్పుతాయని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో గల ప్రార్థన మందిరాలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన మందిరాలను అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### మార్వాడి యువ మంచ్

## నూతన అద్యక్షులుగా యువ కిషన్ గోపాల్ రాధి



**తాండూరు (జనంసాక్షి):** మార్వాడి యువ మంచ్ తాండూరు శాఖ నూతన కార్యవర్గం పదవి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉగాది పండుగ సం దర్భంగా శ్రీ బాలాజీ ఆలయంలో నిర్వహించారు. నూతన అద్యక్షులుగా యువ కిషన్ గోపాల్ రాధి కార్యదర్శి యువ కరణ్ జైన్, కోశాధికారి భరత్ దేవ్డా, ఉపాధ్యక్షు లు రోహిత్ అగర్వాల్, అరుణ్ సార్డా, మధు సోనీ, జాయింట్ సెక్రటరీ సునిల్ సార్డా, నిహార సోమని, కిషన్ బూబ్, పిఆర్ ఓ దినేష్ పర్ధాని. కార్య వర్గ సభ్యులునితిన్ సోమని అనిల్ సార్డా, బ్రిజ్మోహన్ బూబ్, సన్నీ అగర్వాల్, లక్ష్మీనారాయన బూబ్,ఆశిష్ సార్డా, రమాకాంత్ పండిట్, సంజయ్ సార్డా, నిఖిల్ గాగ్రాణి, రోహిత్ సోనీ,దీపక్ బూబ్, అభిషేక్ సార్డా, అభిలాష్ పండిట్ , గిరిధర్ పార్టీని, నితిన్ సార్డా, అభిషేక్ అగర్వాల్,ఈ కార్యక్రమం లో మంచ్ మాజీ అధ్యక్షుడు రామనారాయణ బూబ్ సభ్యులకు పదవీ ప్రమాణం చేయించారు, ఈ కార్యక్రమంలో సమాజ అద్యక్షులు మురళీధర్ గాగ్ రాణి, రాజస్థానీ నవ యువక సంగ్ అధ్యక్షుడు మన్మోహన్ సార్డా, మహిళ మండలి అధ్యక్షురాలు కిరణ్ సార్డా, మంచ్ రాష్ట్ర కార్యదర్శి రోహిత్ అగర్వాల్, మహిళ మండలి సభ్యులు, మంచ్ సభ్యులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనారు. ఇట్టి కార్యక్రమంలో వ్యాఖ్యాతగా అభిషేక్ సార్డా నిర్వహించారు.

**మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో రెండు చలి వేంద్రాలు ప్రారంభం.**

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉగాది పండుగ సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్ ఎదురు గా, రైల్వే స్టేషన్‌లో మినరల్ వాటర్ చలి వేంద్రాలు ప్రారంభించారు. ఈ చలి వేంద్రాలు దాతలు మహేష్ సార్డా , సంజయ్ సోనీ, కైలాష్ సార్డా, మధు సోనీ,శ్రీ స్టోన్ సప్లయర్, ఆశారాం లక్ష్మి నివాస్ సార్డా చారిట బుల్ ట్రస్ట్ వారి సహకారంతో ప్రారంభించడం జరిగింది. ఈ చలి వేంద్రాలను సమాజ అద్యక్షులు మురళీధర్ గాగ్ రాణి , మంచ్ నూతన అద్యక్షులు కిషన్ రాతి , ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మంచ్ సభ్యులు , సమాజ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనారు.

## ఖాజాగూడ హెరిటేజ్ రాక్స్ అభివృద్ధికి చర్యలు

### సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ శ్రీజన ఆదేశాలు

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** ఖాజాగూడ హెరిటేజ్ రాక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి సిఎంసి కమిషనర్ శ్రీజన స్థలాన్ని సందర్శించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్శనలో జోన్ కమిషనర్ శేరిలింగంపల్లి, అసిస్టెంట్ కమిషనర్ యూబీడీ, నార్సింగి డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, శేర్లింగంపల్లి డిప్యూటీ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవ్ ది రాక్స్ సొసైటీ సభ్యులు సంగీత, రుత్విక్ ఖాజాగూడ రాళ్లకు ఉన్న చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం హెరిటేజ్ రాక్ వాక్ నిర్వహించి, రాక్ నిర్మాణాల ప్రత్యేకత, వీక్షణ స్థలాలు చరిత్ర గురించి వివరించారు. ఖాజాగూడ హెరిటేజ్ రాక్ ప్రాంతాన్ని రాక్ గార్డెన్‌గా అభివృద్ధి చేయడానికి ఎచ్ఎండిఏ, హైడ్రా సిఎంసి కలిసి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే ఖాజాగూడ చెరువుతో అనుసంధానం, పచ్చదనం పెంపు, రక్షణ కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భూభాగానికి సంబంధించిన టోపోగ్రఫీ, భౌగోళిక వివరాలను పరిశీలించి, అవసరమైన అనుమతుల కోసం రెవెన్యూ శాఖ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంతాన్ని నగరానికి ఊపిరితిత్తుల వంటి గ్రీన్ స్పేస్‌గా అభివృద్ధి చేయడంతో



పాటు ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, టూరిజం కోసం గొప్ప అవకాశాలు ఉన్నాయని అన్నారు.

# భద్రేశ్వరుని సేవ చేసుకోవడం

## భాగ్యంగా భావించాలి

- జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించండి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** పట్టణ నడిబొడ్డున కొలుదీరిన శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా తాండూర్ కు విచ్చేసిన ఎమ్మెల్యేను జాతర ఉత్సవ నూతన కమిటీ సభ్యులు కలిసి శాలువా పూల మాళలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని సూచించారు. ప్రసిద్ధిగాంచిన భద్రేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి జాతర ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు.స్వామి వారికి సేవ చేసే అవకాశం నూతన కార్యవర్గ సభ్యులకు లభించడం శుభ సూచకమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేల్లడించారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు మేడి మహేష్, కమిటీ సభ్యులు దేవనూర్ శంకర్, శ్రావణ్ కుమార్, గాజుల విజయ్, శెట్టి చంద్రకాంత్, మద్రిక చంద్రకాంత్, కోర్వార్ అంజలి, అగ్గునూరు సంకేత్ లు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకుంటా

### లచ్చా నాయక్ తండా గ్రామ సర్పంచ్ చౌహాన్ లక్ష్మి రాజు



**మోమిన్ పేట మార్చి 21 (జనంసాక్షి) :** లచ్చా నాయక్ తండా గ్రామాన్ని మండల స్థాయి అధికారుల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకుంటానని లచ్చ నాయక్ తండా గ్రామ సర్పంచ్ చౌహాన్ లక్ష్మీరాజు పేర్కొన్నారు శనివారం గ్రామంలోని ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఇతర గ్రామపంచాయతీలకు దీటుగా మండల స్థాయి జిల్లా స్థాయి అధికారుల అండదండలతో ఆదర్శ గ్రామంగా తయారు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకొని గ్రామ ఉప సర్పంచ్ లక్ష్మి చరణ్ వార్డు సభ్యుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు భీమమ్మ కుటుంబానికి ఆర్థిక చేయుత

### ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**యాలాల (జనంసాక్షి):** నియోజ కవర్గంలో ని యాలాల మండలం దేవనూరు గ్రామంలో గురువారం వడ్డే భీమమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందారు.ఈ విషయం దేవనూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దపులి ఖాసిం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వేంటనే స్పందించారు. మృతురాలు వడ్డే భీమమ్మ కుటుంబానికి ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు ఆర్థిక సాయ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు పరమేశ్వర్ మాసుల కాశీం, కోస్గి రవి ,దేవనూర్ శ్రీనివాస్, ప్రవీణ్ ,మంత్రి శ్రీను ,పాషా సవారి తదితరులు ఉన్నారు.

### పులుమామిడి గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణం

# పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దాన నర్సింలు



**నవాబుపేట్ మార్చి 21 (జనంసాక్షి):** నవాబుపేట్ మండలం పరిధిలోని పులుమామిడి గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణం పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దాన నర్సింలు, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదరపు కావాల్సిన పనులు అన్ని నిర్వహిస్తామని ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి అంగన్వాడి,డ్వాక్రా భవనాలు 20 లక్షలు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేవెంకటయ్య పేర్కొన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఎన్నికల ఆధ్వర్యంలో 420 ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. మొట్టమొదటి గా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, రకరకాలుగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి డ్వాక్రా అంగన్వాడి భవనాలు తెలంగాణ ప్రభుత్వం లో ఎక్కడ చూసినా పనులు ఘనంగా సాగుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రభుత్వానికి తప్పకుండా నెరవేరుస్తారని ఆయన అన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అనేక రకరకాల హామీలు ఇచ్చి ప్రజలను 10 సంవత్సరాల నుండి తుంగలో తొక్కిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ, రంజాన్ పండుగ మైనార్టీ సోదరులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఐదు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలు ఆదర్శవంతంగా చేసే ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. డ్వాక్రా భవన నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఊరెల్ల సుధాకర్, చంద్రయ్య, కృష్ణ, పాండు, హరి ప్రసాద్, బుచ్చిరెడ్డి, మేరాజ్, రాములు పాల్గొన్నారు.

### రాములోరి ఆలయ

# నిర్మాణానికి సహకరించండి

### గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావ్



**యాలాల మార్చి 21(జనంసాక్షి):** రాములోరి ఆలయ నిర్మాణానికి సహకరించాలని దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావ్ పేర్కొన్నారు.శుక్రవారం గ్రామంలో ని బస్టాండ్ ఎదురుగా శ్రీరాముని పాదాల దగ్గర గుడి నిర్మాణముకు సహకరించినటువంటి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆశన్న, మాజీ ఎంపీటీసీ మంత్రి వెంకటయ్య , మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ , దేవనూర్ గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలకు , యువకులకు హిందూ ఉత్సవ సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావ్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో రాములయ్య నిర్మాణానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### అర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు (జనంసాక్షి):** రంజాన్ పర్వదినం సందర్భంగా తాండూర్ పట్టణంలోని ఈద్గాలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మరియు ముస్లిం సోదరులతో కలిసి అర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని,ప్రార్థనలు చేశారు. ఈ సంధర్భంగా ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# చింత చెట్టు మీద నుంచి పడి కూలీ మృతి



**రాజేంద్రనగర్, మార్చి21(జనంసాక్షి):** శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం, పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన పుట్ట లక్ష్మయ్య (47) కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 10న సాయంత్రం సమయంలో గ్రామ పరిధిలోని సర్వే నం.229లో ఉన్న చింత చెట్టుపై చింతపండ్లు కోయడానికి ఎక్కిన లక్ష్మయ్య, ప్రమాదవశాత్తు కాలు జారి చెట్టు మీద నుంచి కిందపడిపోయాడు. ఈ ఘటనలో అతని మెడకు తీవ్ర గాయమైంది. గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు వెంటనే శంషాబాద్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రికి తరలించగా, తరువాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి మార్చారు.అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున లక్ష్మయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతికి ఎవరిపైనా అనుమానం లేదని కుమారుడు పుట్ట ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, శంషాబాద్ పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జవహర్ నగర్‌లో ప్రశాంతంగా రంజాన్ ప్రార్థనలు - శాంతి, మానవత్వానికి పిలుపు

**జవహర్ నగర్, మార్చి 21 (జనంసాక్షి):** జీహెచ్ఎంసి పరిధిలోని పలు ఈద్గాల్లో రంజాన్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరిగాయి. నయా ఈద్గా (సయ్యద్, ముబషీర్, ఎం.డి. మోయినుద్దీన్), పాత ఈద్గా (ఎస్.కె. అహ్మద్), అంబేద్కర్ నగర్ (ఎం.డి. ఒమర్ షరీఫ్), మల్కారం (మహ్మద్ షాబుద్దీన్), ఫరానగర్ (ఎం.డి. కరమ్ ఖాన్), అరుంధతీ నగర్ (ఎస్.కె. సుల్తాన్), వైఎస్సార్ డంపింగ్ యార్డ్ (ఎం.డి. జావేద్) ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి.కాలేషా, కాంగ్రెస్ నాయకులు మల్లెపూల శ్రీకాంత్, కారింగుల జ్యోతి శంకర్ గౌడ్, మట్ల వినయ్ కుమార్, ఎన్.ఎస్.వి.ఐ. సాయికుమార్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. భద్రత కల్పిం చిన సిఐ సైదులు, ఎస్సై రామ్ నాయక్ మరియు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఉద్యమాల నాయకుడు లింగంగౌడ్

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగంగౌడ్
- తోలకట్ట చౌరస్తాలో లింగంగౌడ్ 25వ వర్ధంతి వేడుకలు



**మొయినాబాద్, (జనంసాక్షి):** పోరాటాలతో కార్మికుల సంఘాల నాయకులతో కలిసి తోల్కట గ్రామస్తులకు జాతీయ రహదారి పక్కన చౌరస్తాలో 500 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత కీర్తిశే షులు లింగంగౌడ్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగంగౌడ్, చేవెళ్ల లెబర్ సెల్ ప్రధాన కార్యదర్శి శివశంకర్ గౌడ్లు అన్నారు. శనివారం బోలిచౌకి చౌరస్తాలో జిల్లా సిపిఐ మాజీ నాయకుడు బానురి లింగంగౌడ్ వర్ధంతి కార్యక్రమాలను కుమారుడు శివశంకర్ గౌడ్ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగంగౌడ్, చేవెళ్ల కాంగ్రెస్ లెబర్ సెల్ ప్రధాన కార్యదర్శి శివశంకర్ గౌడ్లు పాల్గొని ఆయన స్తూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంగౌడ్ ఆశయాల కోసం అనునిత్యం బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. పెత్తందారుల పైన పోరాటం చేసిన నాయకుడు అమర జీవి కామ్రేడ్ లింగంగౌడ్ మరణించి 25 సంవత్సరాలు జరిగింద న్నారు. సీపీఐ పార్టీలో తనకంటూ నాయకులతో కలిసి అనుకున్న లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తోల్కట్ట చౌరస్తాలో 500 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించిన మహనీయుడని గుర్తు చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే మహనీయుడని కొనియాడారు. ప్రస్తుత కాలంలో నాయకులు ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు వారి సమస్యల పట్ల పోరాడి వట్టి చాకిరి ముర్తికి కల్పిచారరని సమస్యలపై పోరాడాలని తెలిపారు. గ్రామాల్లో ఐదు ఎకరాల లావణ్య భూమి ప్రభుత్వం కేటాయించాలని ఆనాడు పోరాబాలు నిర్వహించి 500 మందికి ఇళ్ల స్థలాలు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగంగౌడ్ సతీమణి అనసూయ, కుమారులు రాజు, ఇంద్రసేన, నాయకులు వెంకటయ్య, మల్లేష్, బుచ్చయ్య, శ్రీశైలంగౌడ్, చాకలి కిష్టయ్య, వెంకటయ్య, శంకరయ్య, వెంకటయ్య, బిక్షపతి, సురేష్, ఎండి జలీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### ఎన్కేపల్లి సర్పంచ్ మైపాల్ రెడ్డి



**చేవెళ్ల, మార్చి 21 (జనంసాక్షి):** ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్కేపల్లి సర్పంచ్ మైపాల్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సిసి రోడ్డును ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లతో కలిసి సర్పంచ్ బొమ్మిడి మైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో సీసి రోడ్లు వేయించుకోవడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామానికి మరిన్ని నిధులు ఇస్తానని ఎమ్మెల్యే చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అశోక్ యాదవ్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ నార్సింగిలోని మస్రత్ కుటుంబ సభ్యులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన భోజన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి కీర్ తిని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి గండిపేట్ మండలానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు, మాజీ ఎంపిటిసి సాయి ముదిరాజ్ పాల్గొన్నారు.

## వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్

### ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నారాయణస్వామి ఎన్నిక



**హయత్ నగర్, (జనంసాక్షి):** కర్మాన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ లో వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ మేడ నరేష్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కమిటీ సభ్యులు డాక్టర్ నారాయణస్వామి ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్నారు. పెద్దలు మా సేవా కార్యక్రమాలు ప్రతినిత్యం జరుగుతూ ఉంటాయని అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి పెద్దలందరికీ రుణపడి ఉంటాను, వీరందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నా వంతు ఏ సహాయం అందజేయాలన్నా ముందుంటానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## చెడిన ప్రేమ వ్యవహారం...

# మియాపూర్‌లో యువతిపై కత్తితో దాడి

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** ఓ యువకుడిని ప్రేమించి... అనివార్య కారణాలవల్ల మరో వ్యక్తిని పెల్లి చేసుకోబోతున్న పాపానికి తీవ్రమైన దాడికి గురై దారుణ పరిస్థితికి చేరిన ఉదంతం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ ఎస్సై మౌనిక శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం... యువతిపై దాడి ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి రెడ్డి కాలనీలో చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ ప్రాంతానికి చెందిన నూకరత్నం బ్రతుకుతెరువు నిమిత్తం నగరానికి వచ్చి మియాపూర్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటూ స్థానికంగా హౌస్కీపింగ్ పనులను నిర్వహిస్తోంది. కాగా ఇదే ప్రాంతంలో హౌస్కీపింగ్ పనులను నిర్వహిస్తున్న అలీషా అనే వ్యక్తి తో ఏర్పడిన పరిచయం కొద్ది రోజులకు వారిద్దరి మధ్య ప్రేమ చిగురించడానికి కారణమయ్యింది. అనుకోని పరిస్థితులలో నూకరత్నం వేరే వ్యక్తిని వివాహం చేసుకుంటుందని తెలుసుకున్న అలీషా రెడ్డి కాలనీలోని ఆమె ఇంటికి వెళ్లి వెంట తీసుకు వెళ్లిన కత్తితో విచక్షణారహి తంగా దాడి చేశాడు. దీంతో ఆమె తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. బాధితురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మియాపూర్ ఎస్సై మౌనిక దర్యాప్తును ప్రారంభించారు.

# రంజాన్ పవిత్రమైన పండుగ

- కేతిరెడ్డివల్లి సర్పంచ్ గోడుగు యాదయ్యముదిరాజ్
- గ్రామాల్లో రంజాన్ వేడుకలు



**మొయినాబాద్, మార్చ్ 21, (జనంసాక్షి):** రంజాన్ ముస్లీంలకు పవిత్రమైన పండుగ అని కేతిరెడ్డివల్లి సర్పంచ్ గోడుగు యాదయ్యముదిరాజ్, మాజీ సర్పంచ్లు గొటికే రమేష్, మోత్కుపల్లి కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం రంజాను పురస్కరించుకోని కేతిరెడ్డిపల్లి, ఎల్కగూడ, చందానగర్ ఆయా గ్రామాల్లో ముస్లీం సోదరులు ఉదయం ప్రార్ధన మందిరాల వద్ద ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం హింధుముస్లీం తారతమ్యం లేకుండా అందరితో కలిశారు. రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కేతిరెడ్డిపల్లి గ్రామంలో ముస్లీం మతపెద్దలను సర్పంచ్ గోడుగు యాదయ్య, గోటికే రమేష్, దారెడ్డి కృష్ణారెడ్డి, మోత్కువల్లి కృష్ణారెడ్డి, వంశీరెడ్డిలు మనంగా సన్మానించారు. వారికి స్వీట్లు పంచిపెట్టారు. సర్పంచ్ ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో గ్రామ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొని ఒకరినొకరు కలుసుకున్నారు. కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగను జరువుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నవీన్ రెడ్డి

**యాచారం, మార్చి 21 (జనంసాక్షి):** మండల పరిధిలోని చౌదర్ పల్లి లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నవీన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ.రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని చెప్పారు. కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం రంజాన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనంతరం ఈద్గా నిర్మాణానికి ఎన్ఎన్ఆర్ వ్యవస్థా పకులు నవీన్ రెడ్డి ముస్లిం సోదరులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ శ్రీశైలం, కొమ్ము సురేష్, అమీర్పేట రాజు, అల్తాఫ్, లకుమల్ల ఆనంద్ సన్నాయిలా జగన్, ప్రభాస్, విజేందర్, ఇలియాస్, శివ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## చౌదర్ పల్లి గ్రామంలో

# ఘనంగా రంజాన్ వేడుకలు



**యాచారం, (జనంసాక్షి):** యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి షమీం ఆధ్వర్యంలో ఈద్గా, వద్ద ముస్లిం సోదరులు మత గురువులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' తెలుపుకున్నారు. గ్రామాల్లో సోదరభావం వెల్లివిరిసింది. ఈ ప్రార్థనల్లో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొని లోక కల్యాణం కోసం దువా చేశారు. ఈ కార్యక్రమం లో మసీద్ కమిటీ సభ్యులు మోసిన్, అజీజ్, పర్వేజ్, షబ్బీర్, ఖదీర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మాజీ నాయకుడు బానోరి లింగం గౌడ్ గారి 25 వర్ధంతి

**మొయినాబాద్, (జనంసాక్షి):** మండలం లోని తోలుకట్టలోని స్థూపం దగ్గర జరిగింది, ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం చేవెళ్ల కాంగ్రెస్ లేబర్ సెల్ జనరల్ సెక్రెటరీ ఆయన కుమారుడు, శివ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లింగం గౌడ్ ఆశయాల కోసం అనునిత్యం బడుగు బలహీన వర్గాల కోసం పెతందార్ల పైన పోరాటం చేసి నాయకుడు అమర జీవి కామ్రేడ్ లింగం గౌడ ని 25 సంవత్సరాలైనా ఆయన ఆశయాలతో ఆయన అనుకున్న లక్షణాలు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు ఆయన ఆశయమే తోల్కట్ట చౌరస్తాని ఆనాటి పోరాటంలో తోలుకట్ట స్టేజి పైన 500 ప్లాట్ ను ఇప్పించిన ఘనుడని ఈ సందర్భంగా కొనియాడారు. బడుగులకు అనునిత్యం ఎక్కడ అన్యాయాలు జరిగినా ఎర్రజెండా నీడన పోరాటాలు చేయాలని వారి ఆశయాలను ఈనాటి యువతరం ముందుకు తీసుకుపోవాలని, ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకుడు,చేవెళ్ల ఎం



సుధాకర్ గౌడ్ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి మాట్లాడుతూ,ఈనాడు ఉన్న పరిస్థితుల్లో గ్రామ గ్రామాలలో పేద ప్రజలకు అండగా ఉండాలని వారికి తోడుగా వారి బాటగా నిలవాలని ఆనాడు బడుగు బలహీన వర్గాలకు పోరాటాలు నిర్వహించి ఎట్టి చాకిరి విముక్తి గురించి బాణవతుల సమస్య మీద కుల సమస్యల పైన నిరుపేదలకు గూడు గుడ్డ కావాలని దున్నేవానికి భూమి అని ఏసే వానికి చెట్టు అని సూసైట్ల గురించి టిప్ టి లైసెన్స్ ఇవ్వాలని ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల లవాన్ని భూమి ప్రభుత్వమే కేటాయించాలని ఆనాడు, పోరాటాలు నిర్వహించి 560 జీవన తీసుకురావడం జరిగింది అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది సందర్భంగా వారి కోరారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్ సతీమణి అనసూయ లింగం గారు కుమారులు రాజు ఇంద్రసేన తోపాటు ఆనాటి ఆయన మిత్రులు వెంకటయ్య మల్లేష్ శ్రీనివాస్,బుచ్చయ్య శ్రీశైలం గౌడ్, సాకలి కిష్టయ్య, వెంకటయ్య, శంకరయ్య,దాసరి శ్రీనివాస్ బోడ వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకుడు,బిక్షపతి కావలి సురేష్, ఎండి జలీల్ ఇదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



**ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు**



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** మత సామర స్యానికి ప్రతిక రంజాన్ పండుగ అని బొంరాస్ పేట గ్రామ సర్పంచ్ కొవ్వూరు వీరేశలింగం అన్నారు. శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# అంకెల గారడీ బడ్జెట్ ప్రజలకు ప్రయోజనం శూన్యం

**కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్**

**రాజేంద్రనగర్, మార్చి 21 (జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టేదిగా ఉందని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ విమర్శించారు. ఈ బడ్జెట్‌తో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన పేర్కొన్నారు. మహిళలు, పేదలు, నిరుద్యోగులు, రైతులను మోసం చేసిన బడ్జెట్ ఇదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలకు సరైన కేటాయింపులు లేకుండా ప్రభుత్వం మాట తప్పిందన్నారు. కోటి 58 లక్షల మహిళలకు ఇవ్వాల్సిన రూ.2,500 చేయూత పథకం ప్రస్తావనే లేకపోవడం, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు పెన్షన్‌ను రూ.4 వేలుకు పెంచే అంశంపై కేటాయింపులు లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. తులం బంగారం హామీ, జాబ్ క్యాలెండర్, రైతు భరోసా వంటి కీలక హామీలను ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. రైతు భరోసా పేరుతో హామీలు ఇచ్చినా ఇప్పటివరకు పంటల వారీగా సాయం అందలేదని విమర్శించారు. ప్రజలకు ఉపయో గపడే సంక్షేమ పథకాల కంటే అవినీతి అవకా



శాలు ఉన్న ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారని ఆరోపించారు. గత సంవత్సరం బడ్జెట్ లక్ష్యాలను కూడా ప్రభుత్వం సాధించలేకపోయిందని, అయినప్పటికీ మళ్లీ అదే విధంగా అంకెల మాయాజాలంతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందని వెంకటేష్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల కంటే భూములపై ప్రభుత్వానికి ఎక్కువ ప్రేమ ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్

# నూతన కమిటీ ఎన్నిక , ప్రమాణ స్వీకారోత్సవం

- **అధ్యక్షులు మేడ నరేష్**
- **ప్రధాన కార్యదర్శి డాక్టర్ నారాయణస్వామి**

**హయత్ నగర్, మార్చి 21 (జనంసాక్షి):** కర్మాన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ లో వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని, నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు మేడ నరేష్ కమిటీ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ నారాయణస్వామి, కోశాధికారి గ్రంధి సతీష్ , ఉప అధ్యక్షులు కమలాపురం నగేష్, వనిత విభాగ్ అధ్యక్షులు నీల విజయలక్ష్మి, కార్యదర్శి కలకొండ వసంతి, కోశాధికారి శివ నీరజ లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ నూతన అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ మా సేవా కార్యక్రమా లు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన సేవా భావంతో కొనసాగుతాయని వెల్లడించారు. కోవిడ్ సమయంలో రేషన్ నిత్యవసర సరుకులు, ఆర్థికంగా ఇబ్బంది కలిగినవారికి అందజేశాము. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం మా గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నాము అని చెప్పారు. అవార్డుల ప్రధానోత్సవములు అక్కినేని అమల తీసుకోవడం



జరిగిందని, "మా గ్లోబల్ ఫౌండేషన్ "ద్వారా సమాజంలో అనేక రకాల సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉత్సాహభరితంగా కొనసాగిందని తెలిపారు. కార్యక్రమం లో "తంబోలా గేమ్స్" ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం అందజేశామని తెలియజేశారు. మహిళలు వారి హక్కులు సమాజం పట్ల వారి బాధ్యతలను తెలిపారు. మున్ముందు మా "గ్లోబల్ ఫౌండేషన్" ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది మహిళలు, నాయకులు, పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో అన్నదానం

**రావులకోలు యాదమ్మ జ్ఞాపకార్థంగా అన్నదానం చేసిన కుమారుడు విశ్వనాథ్**

**మొయినాబాద్, (జనంసాక్షి):** మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం జాగీర్ గ్రామంలోని శాంతి నిలయం అనాధ ఆశ్రమంలో నేడు ఆదివారం తన తల్లి సంవత్సర దినం జ్ఞాపకార్థంగా కుమారులు రావులకోలు విశ్వనాథ్, వినోద్,నవనీత, కవితలు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి పరిధిలోని ఖాజాగూడకు చెందిన కీర్తిశేషులు రావులకోలు యాదమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు, కుమార్తెలు వారి కుటుంబ సభ్యులు కలిసి శాంతి నిలయం అనాధాశ్రమంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబీకులు మాట్లాడుతూ.. అనాధాశ్రమంలో నిర్వాహకులు ఇటువంటి సేవ చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ఇలాంటి



కార్యక్రమాలకి ముందుకు వచ్చి ఎవరైనా ఆశ్రమంలోని దివ్యాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందన్నారు. అన్నదాన కార్యక్రమం చేసిన ఖాజాగూడాకు చెందిన కీర్తిశేషులు రావులకోలు యాదమ్మ కుటుంబీకులకు దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశ్రమం తరపున అందరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు, యాదమ్మ కుటుంబీకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ను పాలియేటివ్ కేంద్రంలోకి మార్చేలా చర్యలు తీసుకుంటాము

**ఎమ్మెల్యే కాలే యాదయ్య హామీ**

**చేవెళ్ల,(జనంసాక్షి):** డయాలసిస్ సెంటర్ ను పాలియేటివ్ కేంద్రంలోకి మార్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గత నాలుగు రోజుల నుండి డయాలసిస్ డయాలసిస్ రోగుల ఇబ్బందులపై స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య స్పందించారు. శనివారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. సెంటర్లో నెలకొన్న సమస్యలను సిబ్బంది ద్వారా తెలుసుకొని రాష్ట్ర వైద్య విధాన జిల్లా అధికారి అనురాగిణి (డిసిఎస్ హెచ్) తో ఫోన్ లో మాట్లాడి సమస్యలను వివరించారు. డయాలసిస్ రోగులకు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారిని దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాలియేటివ్ కేంద్రాన్ని పరిశీలించారు. డయాలసిస్ సెంటర్ ను పాలియేటివ్ కేంద్రంలోకి మార్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్,



పాలియేటివ్ కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి అనురాగిణి పరిశీలించనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే యాదయ్య వెంట మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్, కౌన్సిలర్ బండారి శైలజాఆగిరెడ్డి, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, నాయకులు మద్దెల చింటు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రంజాన్ పర్వదినం వేడుకలు

## భక్తి శ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**తలకొండపల్లి మార్చి 21 (జనంసాక్షి):** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్(ఈద్-ఉల్-ఫితర్)పండుగను తలకొండపల్లి కేంద్రంతో పాటు వెల్జాల్, పడకల్ ,గట్టు ఇప్పలపల్లి,చంద్రధన గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు.కొత్త వస్త్రాలు ధరించిన ముస్లిం సోదరులు ఈద్గాలకు చేరుకొని సామూహిక ప్రార్థనలు చేశారు.జామే మస్జీద్ ఇమామ్ మౌలి ఇంతియాజాలం ఆధ్వర్యంలో ప్రార్థనలను చేయించి రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా తలకొండపల్లి ఎస్సై కే.శేఖర్ వెల్జాల్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.వెల్జాల్,తలకొండపల్లి ఈద్గాల వద్ద జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,వనరాశి వెంకటేష్,వార్డు సభ్యులు,తదితరులు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీరని అన్యాయం

- 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 3.4 శాతం నిధులా ఇదెక్కడి న్యాయం..?
- అప్పులేమో బీసీలకు-సంపదేమో అగ్రవర్ణాలకా..?
- తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం,మండల బీసీ జేఏసీ అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్



**తలకొండపల్లి (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ. .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం 3,24,234 లక్షల కోట్ల బడ్జెట్ లో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 12,511 కోట్లు,3.4శాతం నిధులు కేటాయించి బీసీల గొంతుకోసి తీరని అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచి బ్రతుకులు మారుస్తామని ప్రగల్భాలు పలికి రిజర్వేషన్లు పెంచకపోగా తగ్గించి స్థానిక ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతుకోశారన్నారు.కనీసం బడ్జెట్ లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం శూన్యంగా మారిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ తో బీసీలకు ఒరిగిందేమీ లేదని 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.4 శాతం నిధులు బడ్జెట్లో కేటాయిస్తే ఏవిధంగా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్ర సంపద సృష్టించేది,ఉత్పత్తి చేసేది బీసీలని, సగానికిపైగా పన్నులు కట్టేది బీసీలన్నారు. అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా అని ప్రశ్నించారు. ఇప్పటికే గ్లోబలైజేషన్ లిబరలైజేషన్ మార్పుల తర్వాత పెద్ద ఎత్తున యాంత్రీకరణ జరగడంతో పెద్ద పరిశ్రమలు కంపెనీలు రావడంతో చేతివృత్తులు కులవృత్తులు దెబ్బతిన్న కారణంగా బీసీల బ్రతుకులు రోడ్ల పాలవుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం మేల్కొని 40 వేల కోట్లు కేటాయించి బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు.అంతేకాకుండా 30 వేల కోట్ల,తో బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టి అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గచ్చిబౌలిలో హాకీ జాతీయ క్యాంపులను ప్రారంభించిన : కొండా విజయ్ కుమార్




**శేరిలింగంపల్లి, (జనంసాక్షి):** వచ్చే నెల 1వ తేదీ నుండి 12 వ తేదీ వరకు ఝార్ఖండ్ రాష్ట్రం పరిధి రాంచీ పట్టణం లో (మహిళలు) సబ్ జూనియర్ జాతీయ హాకీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్లో పాల్గొనను న్న తెలంగాణ మహిళా హాకీ జట్టుకు వారం రోజుల పాటు శిక్షణ నిమిత్తం గచ్చిబౌలి హాకీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న క్యాంప్ ను తెలంగాణ హాకీ అసోసి యేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమా ర్ ప్రారంభించారు. శనివారం 21వ తేదీ నుండి శుక్రవారం 27 వరకు నిర్వహిం చనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ వెల్లడించారు. ఈ క్యాంప్ లో భాగంగా ప్రత్యేక కోచ్‌ల ద్వారా నాణ్యమైన శిక్షణ ఇప్పించను న్నట్లు తెలియజేశారు. క్యాంపులో మొత్తం 21 మంది హాకీ సబ్ జూనియర్ మహిళలకు శిక్షణ కార్యక్రమాలు అందనున్నాయని, ప్రతి క్రీడాకారిని గొప్ప ఆశయంతో శిక్షణ పూర్తి చేసుకొని రాంచీలో జరగనున్న జాతీయ పోటీలలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని విజయకుమార్ ఆశాభావం వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ సెక్రెటరీ భీంసింగ్, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ కె. భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ వి. పాండు, రంగారెడ్డి, రాజశేఖర్ , వేణుతో పాటు మహిళ కోచ్‌లు పాల్గొన్నారు.

**బీహార్ రాజ్ గిర్‌లో బాలుర టోర్నమెంట్**

బీహార్ రాష్ట్రం రాజ్ గిర్ లో ఏప్రియల్ 1వ తేదీనుండి 12 వరకు జాతీయ సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్ కు హాజరు కానున్న బాలుర జట్టుకుసైతం శనివారం తెలంగాణ హాకీ సంఘం అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ నేతృత్వంలో క్యాంప్ ను ప్రారంభించారు. 21 బాలురు పాల్గొనున్న క్యాంపు మార్చి21 నుండి 28వరకు కొనసాగనున్నట్లు ఆయన మీడియాకు వివరించారు.

# రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



**మొయినాబాద్, (జనంసాక్షి):** మున్సిపాలిటీలోని సురంగల్ లో 14వ వార్డ్ కౌన్సిలర్ కరుల శ్రీధర్ రంజాన్ పర్వదినం సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి ఈద్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్తారంటేనే సమానత్వం ఇఫ్తార్ అంటేనే సమానత్వమని ఇఫ్తార్ ఈద్ యొక్క సారాంశాన్ని గుర్తు చేస్తూ కర్రోల్ల శ్రీధర్ మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త చెప్పినటువంటి మార్గము సమన్యాయమని రంజాన్ అంటేనే నిరుపేదలకు కావలసినటువంటి కనీస అవసరాలను కలిగిన వాళ్లు తీర్చడమేనని ప్రతి పేదవాడికి మూడు పూటలు తిండి లేని వారికి ఒక పూట భోజనం అయిన ఏర్పాటు చేయడమే ఇఫ్తార్ యొక్క నిజమైన ఈదని గుర్తు చేశారు. సోదర భావంతో అన్ని కులాలు అన్ని మతాలతో నడవాలి కలిగి ఉన్న ప్రతి ఒక్కరు కటిక పేదరికంలో ఉన్న వారిని ఆదుకొని వారిని సమాజంలో సమానత్వం వైపు నడిపించడమే తమతో పాటు ఎదుగుదలలో తోడ్పడడమే నిజమైన రంజాన్ అని నాడు మామ ప్రవక్త చెప్పిన మార్గమును మర్చిపోకుండా ప్రతి ఒక్కరు సోదర భావంతో అన్ని కులాలు అన్ని మతాలతో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు, సురంగల్ ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ఇందిరా నగర్ రామాలయ పునః ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

- ఈ నెల 23 నుండి ఐదు రోజుల పాటు వైభవంగా వేడుకలు
- పునర్నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు
- భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు

**తాండూరు మార్చి 21(జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని ఇందిరా నగర్‌లో నూతనంగా పునర్నిర్మించిన రామాలయం పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఈ నెల 23వ తేదీ నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. భక్తులందరి సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్మితమైన ఈ ఏకైక రామాలయ వేడుకల వివరాలను ఆలయ ప్రతినిధులు వెల్లడించారు. పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 23వ తేదీన ఉదయం 6 గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం ఉదయం 7 గంటలకు భద్రప్ప హనుమాన్ దేవాలయం నుండి నూతన రామాలయం వరకు మూల విరాట్ల శోభాయాత్ర నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ యాత్ర భద్రేశ్వర్ చౌక్, గాంధీ చౌక్, మర్రిచెట్టు, వివిహెచ్ఎస్, శివాజీ చౌక్ మరియు పాండురంగ దేవాలయం మీదుగా కొనసాగుతు ఆలయానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మార్చి 24: ఆలయంలో శాస్త్రోక్తంగా వివిధ హోమాలు, పూజా కార్యక్రమాలు కొనసాగుతా యన్నారు. మార్చి 25: అత్యంత కీలకమైన విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజారోహణం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనతో పాటు సీతారామచంద్ర మూర్తుల మరియు వీరాంజనేయ స్వామి ప్రతిష్ఠాపనలు నిర్వహించనున్నామని తెలిపారు.మార్చి 26 కళ్యాణోత్సవానికి సన్నాహక కార్యక్రమంగా ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా జరుగుతుందన్నారు. మార్చి 27 లోక కళ్యాణార్థం శ్రీ సీతారామచంద్ర మూర్తుల కళ్యాణోత్సవంతో వేడుకలు ముగుస్తాయని వెల్లడించారు.ఈ ఐదు రోజుల ఆధ్యాత్మిక వేడుకల్లో తాండూరు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భజన కీర్తనలతో ఈ మహత్కార్యాన్ని దిగ్విజయం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.



# విహహ రిసెప్షన్ కు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



**మొయినాబాద్ , (జనంసాక్షి):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడి సూర్య, సాక్షిల నూతన దంపతులను ఆశీర్వదించడానికి మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపీ రామచంద్రారావు ఏర్పాటుచేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడి వివాహ రిసెప్షన్ ఆత్మీయ విందు కార్యక్రమం శుక్రవారం రాత్రి మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ శివారు ప్రాంతంలోని కేవీపీ రాంచంద్రారావు ఫామ్హౌస్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.